ప్రజాశక్తి

బుధవారం 15 మార్చి 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా





జన సైనికులు

కిక్కిరిసిన సభా ప్రాంగణం
అడుగడుగునా ఘన స్వాగతం







విజయవాడ ఆటోనగర్ వద్ద పవన్‌కళ్యాణ్‌కు గ్రేన్ సాయంతో భారీగజమాల వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కుల, మత రహిత సమాజమే జనసేన లక్ష్యమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభ మంగళవారం మచిలీపట్నంలో జరిగింది. జనసైనికుల రాకతో మచిలీపట్నం జనసంద్రమైంది. మచిలీపట్నం చేరుకునే రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. జనసేన ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభ రాత్రి 9 గంటలకు ముగియవలసి ఉండగా , అధినేత పవన్ కళ్యాణ్ 9-15 గంటలకు సభాస్థలికి చేరుకున్నారు. దీంతో సభ రాత్రి 11.30 గంటల వరకూ కొనసాగింది. తొలుత అమరవీరులైన పొట్టి శ్రీరాములు, పింగళి వెంకయ్య, తోట నరసయ్య నాయుడు చిత్ర పటాలకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. వారి త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం ఆత్మహత్య చేసుకున్న 51 మంది కౌలు రైతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. పవన్ కళ్యాణ్ ప్రసంగానికి జనసైనికులు అడుగడుగునా నినాదాలతో సభ దద్దరిల్లింది. పవన్ కళ్యాణ్ ప్రసంగం ఆలస్యం కావడంతో ఆయన ప్రసంగం ప్రారంభించిన వెంటనే ప్రజలలో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు వారాహి వాహనంపై నిర్వహించిన రోడ్ షోకు స్పందన లభించింది. పోలీస్ ఆంక్షలు లెక్కచేయకుండా జనసైనికులు, వీర మహిళలు కదం తొక్కారు. విజయవాడలో ప్రారంభమైన రోడ్ షో ఆటోనగర్, పెనమలూరు, కంకిపాడు, పామర్రు, నిడుమోలు మీదుగా మచిలీపట్నం వరకు కొనసాగింది. విజయవాడ నుంచి అడుగడుగునా అభిమానుల హర్షద్వానాల మధ్య పవన్ కళ్యాణ్ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా నీరాజనాలు పలికారు. దారి పొడవునా పూలవర్షం కురిపించారు. జై పవన్ కళ్యాణ్, జై జై జనసేన అంటూ నినదించారు. తమ అభిమాన నాయకుడుతో కరచాలనం చేయాలని నాయకులు, కార్యకర్తలు కాన్వాయ్ వద్దకు దూసుకు వెళ్లారు. దారి పొడుగునా ఆయా గ్రామాల వద్ద ప్రజలు ఎదురెళ్లి పవన్ కళ్యాణ్ కు ఘనస్వాగతం పలికారు. జనసేన పదోవ ఆవిర్భావ దినోత్సవ సభకు పవన్ కళ్యాణ్ తరలి వెళ్తుండగా దారి పొడుగునా జనసేన పార్టీ శ్రేణులు ఉత్సాహంతో బైకులకు జెండాలు కట్టి, జనసేన జిందాబాద్ అంటూ ప్రజలు రోడ్లపైకి రావడం విశేషం. దారి పొడవునా జనసేన ఫ్లెక్సీలు, జెండాల మయంగా మారింది. పెనమలూరు, పామర్రు నియోజక వర్గాలకు చెందిన వేలాది మంది కార్యకర్తలు రోడ్ షో లో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ రోడ్ షోకు దారి పొడుగునా స్వాగతం పలికారు. ఇది ఆ పార్టీ శ్రేణులలో జోష్ నింపింది. వారాహి వాహనంపై జనాలకు అభివాదం చేసుకుంటూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు. 'జై పవన్ కళ్యాణ్, జై జనసేన ' అన్న నినాదంతో మచిలీపట్నం- విజయవాడ రహదారి ప్రాంతం మార్మోగింది.

నేటి నుండి ఇంటర్ పరీక్షలు

- ఉమ్మడి కృష్ణాలో 148 పరీక్షా కేంద్రాలు
- విద్యార్థులు 1,23,219 మంది
- సిసి కెమెరాలతో నిఘా
- కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగు తాయి. ఈ పరీక్షలకు ఉమ్మడి కృష్ణాజిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎంపికచేసిన అన్ని పరీక్షా కేంద్రాల్లో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు వీటిని పర్యవేక్షించాలని ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 148 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తోపాటు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం 9 నుండి మద్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9 గంటల తర్వాత వచ్చే వారిని అనుమతించ కూడదని అధికారులు నిర్ణయించారు. ఒక్క నిమిషం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు ఆయా పరీక్షా కేంద్రాలకు అరగంట ముందుగానే చేరుకోవాలని అధికారులు సూచించారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 1,23,219 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో మొదటి సంవత్సరం పరీక్షలకు 70,320 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 52899 మంది హాజరుకానున్నారు. 148 పరీక్షా కేంద్రాలకుగాను 148 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 148 డిపార్టుమెంట్ ఆఫీసర్లను నియమించారు.

సిసి కెమెరాలతో నిఘా

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకుగాను ప్రతి పరీక్షా కేంద్రంలోనూ సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది కూడా వీటిని ఏర్పాటుచేసినా కొన్ని పరీక్షా కేంద్రాల్లో పనిచేయలేదు. దీంతో ఈఏడాది ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిసి కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగేవిధంగా చర్యలు తీసుకున్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుతో పాటు సిట్టింగ్ స్క్వాడ్‌నూ, ప్రత్యేకంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశారు. వేసవి నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి సౌకర్యంతోపాటు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రశ్నా పత్రాలను సత్వరమే చేరవేసేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటుచేశారు. పరీక్షా కేంద్రాల్లో పూర్తిస్థాయి ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

అధికారులకు, ఇన్విజిలేటర్లుకు తగిన సూచనలు ఇచ్చేందుకుగాను ఇంటర్ బోర్డు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటుచేసినట్లు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవికుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్లు తీసుకెళ్ల కూడదన్నారు. పరీక్షల నిర్వహణపై ఇన్విజిలేటర్లకు, పరీక్షా కేంద్రాల సిఎస్, డిఎస్‌లతో ఇప్పటికే సమావేశం కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఎటువంటి సమస్య వచ్చినా కంట్రోల్ రూమ్ 70751 36947 ఫోన్ ద్వారా సంప్రదించ వచ్చని తెలిపారు.

గ్రీన్‌టెక్ తొలగింపునకు
ఉద్యమ కార్యాచరణ
సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డివి.కృష్ణ, చిత్రంలో ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, నాగమణి, హనుమంతరావు, కోట కృష్ణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని తొలగించేందుకు త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కష్ణ తెలిపారు. పట్టణంలోని డివిఆర్ నగర్ సుందరయ్య భవన్లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని షేర్‌మహమ్మద్ పేట, రామచంద్రుని పేట గ్రామాల మధ్య గల గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని 2019లో ప్రారంభించారని, దీని నుండి వెలువడుతున్న కాలుష్యం ప్రజలపై అనేక దుష్ప్రభావాలు చూపుతోందని అన్నారు. ఫ్యాక్టరీ తొలగించాలని మొట్టమొదటిసారిగా సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన చేసి వినతి పత్రాలు సమర్పించామన్నారు. కోవిడ్ సమయంలో 3 వేల మంది నుండి సంతకాలు సేకరించి పార్టీలకతీతంగా పట్టణంలోని తహాశీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి వినతి పత్రం సమర్పించామని గుర్తుచేశారు. 2020 నుండి ఇప్పటివరకు వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహించామన్నారు. గ్రీన్‌టెక్ నుండి వెలువడిన కాలుష్యంతో ఇటీవల ఫ్యాక్టరీ సమీపంలో గల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు స్పృహతప్పి పడిపోయారని తెలిపారు. దీంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన పార్టీలకతీతంగా గ్రామస్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నిరసన తెలిపారని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ తొలగించాలని సిపిఎం ఆధ్వర్యంలో గ్రీన్‌టెక్ వద్ద జన జాగరణ నిర్వహించడంతో స్పందించిన పోలీసులు ఫ్యాక్టరీ ఎమ్‌డితో చర్చలు ఏర్పాటు చేసినా, ఎంఎల్ఎ ఉదయభాను హామీ ఇచ్చినా ఫలితంలేదన్నారు. ఈసమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, కోట కృష్ణ పాల్గొన్నారు.

స్త్రీ -శక్తి రుణాల్లో గోల్‌మాల్

- రూ.47 లక్షల సొమ్ము మాయం
- డ్వాక్రా మహిళల నిరసన
- న్యాయం చేయాలని సిపిఎం డిమాండ్



ధర్నా చేస్తున్న డ్వాక్రా మహిళలు, చిత్రంలో ఆర్‌సిపి రెడ్డి

ప్రజాశక్తి - గుడివాడ : 'స్త్రీ శక్తి' సంస్థ రికవరీ సొమ్ములో గోల్‌మాల్ జరిగింది. రూ.47 లక్షల మేర రుణాల రికవరీ సొమ్మును అధికారులు దిగమింగారు. దీంతో నందివాడ మండలం జొన్నపాడు, నూతులపాడు గ్రామాల డ్వాక్రా మహిళలు స్త్రీ శక్తి కార్యాలయం ముందు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. బాధిత మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల ఆందోళనకు సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ సుమారు రూ.47 లక్షల మేర జరిగిన అవినీతి జరిగిన సొమ్మును తిరిగి చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీ నిధికి సంబంధించిన రుణాల రికవరీ డబ్బులను ప్రతినెలా బ్యాంకులో కాకుండా గ్రామైఖ్య అధ్యక్షురాలు (విఒ) జగదాంబకు చెల్లించాలని కమ్యూనిటీ కో ఆర్డినేటర్ (సిసి) లక్ష్మీ ప్రసన్న చెప్పారని, దీంతో డ్వాక్రా మహిళలు విఒకు డబ్బులు చెల్లించారని చెప్పారు. అయితే జమ చేసిన సొమ్ము స్త్రీ శక్తి ఖాతాకు బదిలీ కాలేదన్నారు. సిసి లక్ష్మీ ప్రసన్న పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో సుమారు రూ.47 లక్షల వరకు స్త్రీ నిధి సొమ్ములో గోల్‌మాల్ జరిగిందన్నారు. ఈవిషయమై మహిళలు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఎపిఎం)ను ప్రశ్నించగా, సిసిని సస్పెండ్ చేశామని, ఈ మొత్తాన్ని గ్రామైఖ్య అధ్యక్షురాలు కట్టుకోవాలని చెబుతున్నారని అన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో గ్రామైఖ్య అధ్యక్షురాలు కట్టాలని సంతకం తీసుకున్నారని, కానీ ఐదు నెలలు గడుస్తున్నా అధికారులు

(మిగతా 6లో)

పెరుగుతున్న జ్వర పీడితులు

కొత్త వైరసంటూ దోచుకుంటున్న ప్రైవేటు ఆస్పత్రులు



కంచికచర్లలో వైద్యశాలలో చిన్నారి

ప్రజాశక్తి-కంచికచర్ల : మండలంలో జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో కొద్ది రోజులుగా జ్వర పీడితులతో ప్రైవేట్ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ఎక్కువగా 15 ఏళ్లలోపు పిల్లలు జలుబు, దగ్గు, జ్వరం బారిన పడుతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులకుతోడు వేసవి కాలం ప్రారంభంకావడంతో ఎండ తీవ్రతకు జ్వరం పీడితుల సంఖ్య పెరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. ఇది ప్రైవేటు ఆస్పత్రులకు వరంగా మారింది. వేలకు వేల వసూలు చేస్తూ దండుకుంటున్నారని బాధితులు లబోదిబోమంటున్నారు. మూడు నాలుగు రోజులకు కూడా జ్వరం తగ్గకపోవటంతో, కొత్త రకం వైరస్ వల్ల జ్వరం వస్తుందని చెప్పి యాంటీబయోటిక్ మందులు ఇస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కంచికచర్లలో ఓ 15 ఏళ్ల యువకుడికి జ్వరం సోకి నాలుగు రోజులకు కూడా తగ్గకపోవడంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి రెండు రోజుల ఉంచి కొత్త రకం వైరస్ వల్ల జ్వరం వచ్చిందని పలు రకాల రక్త పరీక్షలు చేసి, మందులతో కలిపి రూ.10 వేలకుపైగా వసూలు చేసినట్లు సమాచారం. ఇలా కంచికచర్లలో పలు ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు జ్వరపీడితులను దోచుకుంటున్నారు. దీనికి తోడు మెడికల్ షాపు యజమానులు సైతం వేలకు వేలు వసూలు చేస్తున్నారు. తక్షణమే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, ప్రైవేట్ ఆస్పత్రులపై నిఘా పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లారీ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: లారీ డ్రైవర్లకు, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్ డీజిల్ ధరలు



పన్నులు తగ్గించాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసనగా జరిగే కార్మిక కర్షక మహాప్రదర్శనలో పాల్గొనాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం.మహేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో ఏప్రిల్ 5న మహాప్రదర్శన నిర్వహించటం జరుగుతుందని, కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి కొండూరు మండల అధ్యక్షులు ఎస్ సుందరరావు, హెచ్‌పీసీఎల్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు సెక్రటరీ బాబురావు, నాయకులు బుల్లి బాబు, భాస్కర్, రమేష్, సాంబశివరావు రాజు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలం సోమవారం కీసర బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి మంగళవారం విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మతి చెందినట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. వివరాలకు జగ్గయ్యపేట మండలం బోధవాడ గ్రామానికి చెందిన కలిసా సంతోష్ కుమార్ (40) సోమవారం బ్రిడ్జి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి జాతీయ రహదారిపై ఉన్న విగ్రహాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటన లో తీవ్రంగా గాయపడిన సంతోష్ కుమార్ ను చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ సంతోష్‌కుమార్ మతిచెందినట్లు ఎస్సై తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రకాశం బ్యారేజి పైనుండి కృష్ణా నదిలోకి దూకి ఓ వివాహిత మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన వన్‌టౌన పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు జిల్లా తాడేపల్లి గేట్ సెంటర్‌కు చెందిన ఉగమ్ విజయలక్ష్మి (35), భర్త శ్రీనివాస్‌తో కలిసి నివాసం ఉంటున్నారు. అయితే ఉగమ్ విజయలక్ష్మికి ఆరోగ్యం సరిగా లేకపోవటంతో మనస్థాపానికి గురై మంగళవారం మధ్యాహ్నం గం. 3.15 లకు విజయవాడ ప్రకాశం బ్యారేజీ పై నుండి కృష్ణా నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. వెంటనే ఇది గమనించిన ఆరవ బెటాలియన్ ఎపిఎస్‌పి 215 కి చెందిన కానిస్టేబుల్ అలాగే ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ఆమెను నదిలో నుంచి బయటకు తీసుకువచ్చి రక్షించారు. సంబంధిత బాధిత మహిళ విజయలక్ష్మి తన భర్త శ్రీనివాస్ ఫోన్ నెంబర్ చెప్పటంతో ఆయనకు ఫోన్ చేసి పిలిపించారు. అంబులెన్సులో విజయలక్ష్మిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పేదలకు అండగా నిలిచిన సాయిబాబాకు నివాళి

ప్రజాశక్తి-విజయవాడ: నగరంలో ఎస్‌ఎఫ్‌ఐను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాన పాత్ర పోషించిన ఎం.సాయిబాబు 34వ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. మధురానగర్ పప్పులు మిల్లు సెంటర్, సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి నేతలు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.



పప్పులమిల్లు సెంటర్లో శాఖ కార్యదర్శి వై.కష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం సెంట్రల్ సిటీ నాయకులు పి.కష్ణమూర్తి మాట్లాడుతూ 34 ఏళ్ల క్రితం మధురానగర్ రైల్వే గేటు వద్ద పేదలకు ఇళ్ల దక్కాలని వారికి అండగా నిలిచిన సాయిబాబును టిడిపి ముసుగులో గుండాలు అతి కిరాతకంగా హత్యచేశారని అన్నారు. పేదల సమస్యలపై పోరాడి నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన సాయిబాబా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. అలాగే సత్యనారాయణపురం శివాజీ కేకు సెంటర్లో సాయిబాబా చిత్రపటానికి స్థానిక నాయకులు మురళీకృష్ణ, పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబు ఆశయాలను నెరవేర్చడం ద్వారానే ఆయన నిజమైన నివాళి అర్పించగలమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, డివైఎఫ్ఐ నాయకులు మురళి, రాము, సిఐటియు నాయకులు చిన్న, మోహనచారి, తదితరులు పాల్గొన్నారు.

పవన్ అభిమానుల సందడి

ఆటోనగర్ నుండి ర్యాలీ ప్రారంభం



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జనసేన పార్టీ ఆవిర్భావ సమావేశంలో పాల్గొనేందుకుగాను విజయవాడ ఆటోనగర్ నుండి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి వాహనం ద్వారా బయలురేరారు. దీనితో మంగళవారం మధ్యాహ్నం నుండి బెంజిసర్కిల్ నుండి పటమట, ఆటోనగర్ వరకు భారీ స్థాయిలో వాహనాలు స్థంబించిపోయాయి. ఒక దశలో ట్రాఫిక్‌ను మళ్లించడంతో ప్రధానమైన రహదారి కావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో భారతీనగర్‌లోని నోవాటెల్ హెూటల్ నుండి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బయలుదేరి ఆటోనగర్‌కు చేరుకున్నారు. ఆటోనగర్ వద్ద వారాహి వాహనం నుండి బయలుదేరారు. దీనితో పవన్ కళ్యాణ్‌ను చూసేందుకు పెద్ద స్థాయిలో నగర వాసులు, అభిమానులు, స్థానికులు రావడంతో సుమారు అరగంటకు పైగా ట్రాఫిక్ స్థంబించిపోయింది. ముఖ్యంగా యువత బస్సులపై ఎక్కి తమ అభిమాన నాయకుడిని చూడటానికి ఉత్సాహం చూపారు. దీనితో పాటు పెద్ద స్థాయిలో ర్యాలీలతో బెంజిసర్కిల్ ప్రాంతం నుండి స్థానికులు బయలుదేరి వెళ్లారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-మైలవరం: ఈ నెల 15వ తేదీ నుండి జరిగే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మైలవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, లిటిల్ ఫ్లవర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. కుంటముక్కల గురుకుల, ప్రభుత్వ జూనియర్, లిటిల్ ఫ్లవర్, ఎస్విఆర్జి కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరుకానున్నారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి.

ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి

నులిపురుగుల నివారణ దినోత్సవంలో సబ్ కలెక్టర్ అదితిసింగ్



ప్రజాశక్తి-విజయవాడ

విద్యార్థి దశ నుండే ఆరోగ్య సూత్రాలను పాటించటం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన సాధ్యపడుతుందని సబ్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోని లబ్బీపేట ఎంకే బేగ్ పాఠశాలలో విద్యార్థులకు సబ్ కలెక్టర్ అదితి సింగ్ అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ప్రతి ఆరు నెలలకు ఒకసారి 1-19 సంవత్సరాల వయసున్న పిల్లలకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. భోజనానికి ముందు, తరువాత, ఆడుకున్న తరువాత 20 సెకన్ల చొప్పున చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, దీనితో చాలావరకు నులిపురుగులు రావడం తగ్గిపోతుందన్నారు. నులిపురుగులు ఉండడం వల్ల చదువులో శ్రద్ధ తక్కువగా ఉంటుందని, అనేక రకాల అనారోగ్యాలు కూడా వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తహేరా సుల్తానా, నార్త్ తహశీల్దార్ దుర్గా ప్రసాద్, అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ సైరాబాను పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణకు మందు బిళ్లలు పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ వివి శివ కోటేశ్వరరావు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ షాలిన, డాక్టర్ వాసంతి, డాక్టర్ మోహన తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-భవానీపురం:** 44వ డివిజన్‌లోని లేబర్ కాలనీలో ఉన్న జిఎన్‌ఆర్ హైస్కూల్లో జరిగిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మైలవరపు దుర్గారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసుంధర, సైకాలజిస్ట్ దుర్గారావు, సూపర్‌వైజర్ జానీ బాషా, స్కూల్ హెడ్ మాస్టర్ వి.వి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. 40వ డివిజన్ గాంధీబొమ్మ రోడ్డులోని విజేత హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్, అనూష పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ మందులు పంపిణీ చేశారు. వన్‌టౌన్‌లోని శ్రీ తేలప్రోలు రాజా, అన్నపూర్ణ మున్సిపల్ స్కూల్లో ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం డాక్టర్ సునీల్ పర్యవేక్షణలో పిల్లలకి మందులను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజా హైస్కూల్ హెడ్‌మాస్టర్ హనుమంతరావు, పి.రామకృష్ణ, పిళ్లా ఆనంద్, ఎం.అప్పారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వత్సవాయి: మండల కేంద్రంలో జడ్పీ హైస్కూల్లో, బీసీ గురుకులాల్లో మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి జడ్పిటిసి దేవమణి, శ్రీనివాస్, ఎండిఓ ప్రసాద్, ఎంఈఓ నాగరాజు, వైద్యాధికారి డాక్టర్ సుష్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం**: రెడ్డిగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లాది రాణి, ఎండిఓ పి శంకరరావు ఎంఈఓ రఘురాం పాల్గొన్నారు.

ప్రపంచ గమనాన్ని మార్చిన సిద్ధాంతం మార్క్సిజమే

మార్క్స్ వర్ధంతిలో సిపిఎం, సిపిఐ నేతలు

ప్రజాశక్తి-విజయవాడ : మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు, సిద్ధాంతకర్త కార్ల్ మార్క్స్ 140వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నగరంలోని మార్క్స్ ఎంగెల్స్ విగ్రహాల వద్ద సంస్మరణ కార్యక్రమం జరిగింది. మార్క్స్, ఎంగెల్స్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు అక్కినేని వనజ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ గమనాన్ని మార్చిన కార్ల్ మార్క్స్ సిద్ధాంతంపై అవగాహన ఎంతైనా అవసరమమన్నారు. దోపిడీ అసమానతలు, సామ్రాజ్యవాదం, ఫాసిస్ట్ శక్తుల అంతంకోసం యువత ప్రతిన పూనాలన్నారు. కార్మికవర్గ పోరాటం ద్వారా విముక్తి, సోషలిజం సాధ్యమని ప్రపంచ విప్లవాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అక్కినేని వనజ మాట్లాడుతూ నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం, యుద్ధోన్మాదం పరిష్కారానికి మార్క్సిజమే పరిష్కారం చూపుతుందన్నారు. క్యాపిటల్, కమ్యూనిస్టు ప్రణాళిక వంటి సిద్ధాంత గ్రంథాలపై విశ్వ విద్యాలయాల స్థాయిలో చర్చ జరుగుతోందన్నారు. భవిష్యత్తు కమ్యునిజానిదేనని అన్నారు. జన సాహితి కార్యదర్శి దివి కుమార్ మాట్లాడుతూ కార్ల్ మార్క్స్, ఫ్రెడ్రిక్ ఎంగెల్స్ ఇద్దర్నీ విడివిడిగా చూడలేమన్నారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ ఆలోచనా విధానం గొప్పదని కొనియాడారు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం రాష్ట్ర నాయకులు కెవివి ప్రసాద్, దడాల సుబ్బారావు, డి.రమాదేవి, కె.స్వరూపరాణి, సిహెచ్.కోటేశ్వరరావు, వై చెంచయ్య, మోతుకూరి అరుణకుమార్, పంచదార్ల దుర్గాంబ, యువి.రామరాజు, లంక గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వేములనర్వ గ్రామ సర్పంచి పొదిలి లక్ష్మీనారాయణ అన్నారు.



మండలంలోని వేములనర్వ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ లాహెూరి నాగరాజు నాయక్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బై జూస్ టాపులను పరిశీలించి ఎద్దులు ఇంకా మెరుగుపడాలని కోరారు. మధ్యాహ్నం భోజనము విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న పెచ్చులూడుతున్న భవనాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హెచ్‌ఎం సరోజిని పాల్గొన్నారు.

ఈ క్రాఫ్ నమోదులో అభ్యంతరాలను తెలపాలి

కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో రబీ 2022-23 సీజన్‌లో 313862.1 ఎకరాల్లో ఈ క్రాఫ్ నమోదు పూర్తయ్యిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మనోహర రావు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ని ఆర్.బి.కె ల వద్ద ఈనెల 10న ముసాయిదా జాబితాను పెట్టామన్నారు. ఆర్బికే ల్లో ప్రదర్శిస్తున్న రబీ 2022-23 సీజన్‌కి సంబంధించి క్రాప్ ముసాయిదా జాబితా ఈ నెల 13 నుంచి 17 వరకు సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శిస్తున్నామని పేర్కొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 136 /2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Sattenapalli Branch
Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D
MASTHANVALI SHAIK & Other
.... **Opponents**

To
1. MASTHANVALI SHAIK, S/o. China Saida, aged about: 30years, Occ: Mechanical, R/o. H.No.16-2-33, Guntur Road, Srinivasa Reddy Hosptal, Nayab Bazar, Narasaraopeta, Guntur District,ANDHRA PRADESH.
2. UDAY KUMAR DEVARAJU, S/o.Devarajan, aged about 50 years, Occ: Mechanical, R/o. H.No.2-51, Old Gandhi Nagar,Tirumalagiri, Secundrabad, Hyderabad,TELANGANA.
3. PARANDHAMA NAGARAJU, S/o.Nallamallappa, aged about 52 years, Occ: Operating, R/o. H.No.43-129-14, New Sing Nagar,Ajith Singh Nagar, Vijayawada, Krishna District,ANDHRA PRADESH.
4. MASTANVALI SHAIK, S/o.KASIM SAIDA SK, aged about 32 years, Occ: Railway Dept, R/o. 3-110, CHANDAVARAM,NADENDLA, GUNTUR DIST,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 06-03-2023

IN THE COURT OF THE XXIth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD, TELANGANA
O.S.NO. 435 OF 2019

Between :
M/s. Aurobindo Pharma Ltd.
... Plaintiff

AND
K. Veeramanikanta & Others
... Defendants

To,
1) K. Veeramanikanta S/o.
K. Nagabhushnam Chennuru Road, Vadlamannadu, Cudlavalleru Mandal, Krishna Dist. - 521331. A.P.
... Defendant No.1

Whereas the plaintiff Company filed the above suit against you for recovery of damages / money. The above suit is posted to **17-04-2023** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any at **10:30** a.m. on the above said date before the Hon'ble Court, failling which the suit will be heard and determined exparte.

(By Order of the Hon'ble Court)

K. Venugopal Reddy
Advocate
Flat No. B-209, B-Block,
Venkata Sai Green City Apts.,
Gayatri Nagar, Allapur,
Hyderabad - 500114.

లయన్స్ క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం :శ్రీశాంతి

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి లయన్స్ క్లబ్ చేపట్టిన సేవలు స్ఫూర్తిదాయకమని జిల్లా గవర్నర్ దామర్ల శ్రీశాంతి ప్రశంసించారు. మంగళవారం గవర్నర్ ఆఫీషియల్ విజిట్ సందర్భంగా స్థానిక గీతామందిరంలో జరిగిన సభలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ పెద్దలందరూ డైమండ్స్ అని అభివర్ణించారు. సేవ ద్వారా నాయకత్వాన్ని సాధించటం లయన్స్ క్లబ్ ప్రత్యేకత అన్నారు. జిల్లాలో ఏ కార్యక్రమం చేపట్టినా చల్లపల్లి క్లబ్ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. చల్లపల్లి లయన్స్ క్లబ్ ఎంతో ఉన్నతమైన సేవలు అందిస్తోందని చెప్పారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన చిన్నారులకు క్లబ్ కోశాధికారి, చల్లపల్లి ఉపసర్పంచ్ ముమ్మనేని నాని ఆధ్వర్యంలో రూ.25వేల సహాయాన్ని గవర్నర్ అందచేశారు. నాని రూ.10వేలు, క్లబ్ మిత్రులు రూ.10 వేలు, గవర్నర్ సైతం తనవంతుగా రూ.5 వేలు సాయమందించారు. క్లబ్ సభ్యుడు ఎంవి.కృష్ణారావు సహకారంతో బస్టాండ్ సెంటర్లో సిమెంటు బల్లను ఏర్పాటుచేశారు. కళాకారులను ప్రోత్సహించే క్రమంలో ప్రముఖ రంగస్థల కళాకారులు బోలెం రామారావు. అంతర్జాతీయ డప్పు కళాకారుడు చాట్రగడ్డ


ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

శ్రీనివాసుడు, ప్రజా కళాకారుడు నందేటి శ్రీనివాస్‌ను గవర్నర్, క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. చల్లపల్లి క్లబ్ అధ్యక్షుడు ఎఎల్ఆర్ కె.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రతినిధులు దామర్ల శ్రీనివాసరావు, పి.ప్రభాకరరావు, వివిపిఎస్.ఆంజనేయులు, ఎస్ఈ.శ్రీనివాసరావు, ఎన్విఎస్పి.ప్రసాద్, స్థానిక నేతలు నర్రా సాయిబాబు, ముమ్మనేని నాని, ఎస్.జి.ఏ.భాషా, వరదా హరిగోపాల్, కస్తూరి ప్రసాద్, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పై డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ శాంతి కుమారి అధ్యక్షుడు జరిగిన కార్యక్రమంలో పై డే సంబంధిత అంశాలపై క్విజ్ నిర్వహించారు. 107 మంది కృష్ణా, గోదావరి జిల్లాల్లోని వివిధ కళాశాల నుండి హాజరయ్యారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున నగదు బహుమతిని అందజేశారు. విజయవాడ ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన సిహెచ్ ఉమాదేవి మొదటి బహుమతిని పొందారు. వై.యతేంద్ర పై విలువను 18 స్థానాలను పూర్తిగా చెప్పి బహుమతి పొందాడు. పరిమిత సమయంలో గుండ్రని వస్తువుల పేర్లు అత్యధికంగా రాసిన పుష్ప సాయి ద్వితీయ బహుమతి సాధించింది. గణిత శాస్త్ర అధ్యాపకులు డిఎం రత్నకుమారిని కళాశాల విద్యా కుటుంబం ప్రశంసించింది.


బహుమతులు అందజేస్తున్న కె.వి.శాంతి తదితరులు

IN THE HON'BLE COURT OF V ADDL. DISTRICT JUDGE: VIJAYAWADA
I.A No: 133/2021
IN CMA 7/2019

Between:-
1) Chitrada Rama Rao (died)
2) Chitrada Giri Babu......Petitioner / Proposed 2nd Appellant.

And

Suri Naga Adi Lakshmi and others
........Respondents

R1 Suri Naga Adi Lakshmi, W/o Late S.V.Nageswara Rao,R/o Bhavanipuram, Vijayawada.

R2 Suri Harichandra Mohan, S/o Late S.V.Nageswara Rao, R/o Bhavanipuram, Vijayawada.

R3 Suri Sri Rajasekhar, S/o Late S.V.Nageswara Rao, R/o Bhavanipuram, Vijayawada.

R4 Suri Kiranchand, S/o Late S.V.Nageswara Rao, R/o Bhavanipuram, Vijayawada.

R5 Gudivada Sunitha Lakshmi, W/o Rama Rao, D/o Late S.V.Nageswara Rao, R/o Bhavanipuram, Vijayawada.

The petitioner/proposed 2nd Appellant filed the above Petition against you and others to implead him as 2nd Appellant in the above appeal CMA 7/2019 as sole legal heir of the deceased Appellant Chitrada Rama Rao who died on 30.07.2021 and the said petition was posted to 21-03-2023 for your appearance. You have to attend at 10-30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.

(By Order of the Court)
Ch.Ajay Kumar,
Advocate
Suryaraopet,Vijayawada-2
Vijayawada,
Dt. 09-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 116 /2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Piduguralla Branch
Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D
AJAYBABU ALLA & Other
.... **Opponents**

To
1. AJAYBABU ALLA, S/o.Venkateswarlu, aged about: 46years, Occ: Police Constable-4885, R/o. FLAT NO.105, 2ND FLOOR,Shanthi apartments, 5th line, A.T Agraharam, GUNTUR,ANDHRA PRADESH.
2. PERAIAH RATHAMSETTI, S/o.SUBBA RAO R, aged about 43 years, Occ: Police Constale A.R-775, R/o. 25-25-10, 3RD LINE, NETHAJI NAGAR, OPP: MANI HOTEL,LAL PURAM ROAD, KVP COLONY GUNTUR,ANDHRA PRADESH.
3. SRINIVASA RAO REDDY, S/o.NAGESWARA RAO R, aged about 40 years, Occ: Police Constable-418, R/o. B BLOCK, CVR POLICE QUARTERS, BESIDE CIVIL COURT, VIJAYAWADA,ANDHRA PRADESH.
4. KUTUMBA RAO KAJA, S/o.MASTAN RAO K, aged about 37 years, Occ: Police Constable A.R-3288, R/o. 1-4/3-37/5, SANJIV GANDHI COLONY, VIDYADARAPURAM,VIJAYAWADA,ANDHRA PRADESH.
5. AJAY BABU MANCHALA, S/o.PRASADA RAO M, aged about 33 years, Occ: Tax Assistant, R/o. 4-17-56 7TH LINE, VELANGI NAGAR, AMARAVATHI ROAD, GUNTUR,ANDHRA PRADESH.
6. VEERA BRAHMAIAH PALUKURI, S/o.SUBRAMANYAM P, aged about 33 years, Occ: Police Constable A.R-3978, R/o. 1-2-25/2,CHILARA, GOLLAPALEM, BAPATLA GUNTUR,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 59 /2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.
Piduguralla Branch
Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D
BABUL REDDY KUPPANNAGARI & Other
.... **Opponents**

To
1. BABUL REDDY KUPPANNAGARI, S/o. Subba Reddy, aged about: 29years, Occ: Electrical Dept Sri Chakra Cement Ltd.,R/o. 1/149,, Malepadu Yarraguntla,, Bollavaram Rural Chuddapah, Kadapa,ANDHRA PRADESH.
2. PRABHAKAR SAKE, S/o.OBULESU, aged about 43 years, Occ: Jr. Plant Attendant, R/o. 4/188, Kanchireddy Veedhi,Chilamakuru, Kadapa,A.P.
3. VENKATA RAMANA BARRE, S/o.SREENIVASULU, aged about 40 years, Occ: Sreenivasulu, R/o. G-354, RTPP, YERRAGUNTA REDDY NAGAR, KADAPA,A.P.
4. PAPA RAO NAMBURI, S/o.VENKATESWARLU N, aged about 27 years, Occ: Electrical Dept, R/o. 0-03, SC COLONY,KARAMPUDI, GUNTUR,A.P.
5. SIVAIAH YARLAGADDA, S/o.SURYANARAYANA Y, aged about 34 years, Occ: Electrical Dept, R/o. 6-51, KAPILESWARA PURAM, HANUMANDHARA PURAM, KRISHNA,A.P.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 06.03.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 90/2017

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D
Ginna Ramesh & Other
.... **Opponents**

To
1. Ginna Ramesh , S/o. Veera Raju, Hindu, aged about 36 years, R/o.D.No.1-101,Gowarram Post ,Jagayyapet Mondal, Krishana District.
2. Killaru Vishnuvardhan Rao, S/o. Venkateshwara Rao, Hindu, aged about 40 years, R/o.D.No.2- 52,Kamavaripalem, Ragavapuram,Nadigama, Krishana District.
3. Bandiguncherla Mastan Rao, S/o. Venkateshwarlu, Hindu, aged about 32 years, R/o. D.No.1-92,Kampelli Village, Brahamanapalli,Piduguralla Mondal, Guntur District.
4. Shaik Galib Sharief , S/o. Mastan Vali, Musilim, aged about 31 years, D.No.15-1,03rd Ward ,Nehru Nagar, Macherla Mondal,Guntur District.
5. Dugiralla Rajesh Kumar, S/o. Kishore Babu Hindu, aged about 33 years, D.No.96/A,Float No.304, 04th Floor,Royal Residency,Meerpet,Hyderabad.
6. Pamarthy Krishana Murthy , S/o. Ganga Raju, aged about 37 years, D.No.80/1,Float No.90, Pragathi Colony,Ammerpet,Hyderabad.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 13-03-2023

గరికపాటి శ్రీనివాసరావుకు ఘననివాళి


ప్రజాశక్తి-అవనిగడ్డ

వేకనూరు మాజీ సర్పంచ్ కీర్తిశేషులు గరికపాటి శ్రీనివాసరావు 14వ వర్ధంతి మంగళవారం జరిగింది. టిడిపి నాయకులు స్వర్ణలత ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీనివాసరావు గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు శ్రీనివాసరావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుంగల మురళీకృష్ణ, మాజీ ఎంపీటీసీ కోడూరు కృష్ణ కిషోర్, మాదివాడ అర్జునరావు, మాదివాడ నిరంజన్‌రావు, బండే రాఘవ, గరికపాటి రాము, గరికపాటి కృష్ణారావు, గరికపాటి హరి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



చనుమోలు సైదులు కోరారు. మంగళవారం రాఘవాపురం గ్రామంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక విధానాలను అవలంభిస్తోందన్నారు. పెరిగిన ధరలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, కటారపు విట్టల్‌రావు, వెంపటి రఘు, రామారావు, పుల్లయ్య, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల18న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తిరువూరులో ప్రారంభించనున్న విద్యా దీవెన కార్యక్రమ ఏర్పాట్లపై



స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జిల్లా, డివిజన్ అధికారులు, విద్యా సంస్థల నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ డిల్లీరావు, ఎమ్మెల్యే రక్షణనిధి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిల రఘురాం మంగళవారం సమీక్షించారు. ముందుగా ముఖ్యమంత్రి సభ నిర్వహించనున్న అయ్యప్పస్వామి దేవాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని పరి శీలించారు. ప్రధాన జాతీయ రహదారికి అనుకుని ముఖ్యమంత్రి సభా ప్రాంగణం ఉండటం, దానికి కొద్దిదూరంలో కట్టలేరు వాగు ఉండటంతో ఇంటెలిజెన్సీ అధికారులు అభ్యంతరం పెట్టారు. అయితే అన్ని శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-తిరువూరు: మంచి నీళ్లకోసం తాము నెల రోజుల నుండి అల్లాడుతుంటే సీనియర్ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వావిలాల పంచాయతీ శివారు




రాజుగూడెం దళిత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని డైరెక్టు పంపింగ్ స్కీమ్ నెల రోజుల నుండి పనిచేయడంలేదని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని, సీనియర్ పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కోసం సుదూర ప్రాంతంలో ఉన్న చేతిపంపుల వద్దకెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుందని దళిత మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. నీటికోసం తాము పడే ఇబ్బందులను అధికారులు గుర్తించి పాడైన పంపింగ్ స్కీమ్‌ను త్వరితగతిన బాగుచేయించి తాగునీటి కొరతను పరిష్కరించాలని దళిత ప్రజలు కోరుతున్నారు.

ప్రజ్ఞా వికాసం ఫలితాలు విడుదల

ప్రజాశక్తి మైలవరం: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గత నెల 20వ తేదీన పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రజ్ఞ వికాసం పరీక్షా ఫలితాలను మంగళవారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్‌నాయక్ మాట్లాడుతూ మొదటి బహుమతి అభిరామ్ (ఆక్స్ఫర్డ్), రెండవ బహుమతి నవీన్ కుమార్ (లిటిల్ ఫ్లవర్), మూడవ బహుమతి కుసుమప్రియ (వివేకానంద), రమ్య (ఎస్ఎస్‌కె), నాలుగో బహుమతి యశస్వి (శ్రీ చైతన్య) గెలుపొందారున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రేమ్‌కుమార్, అజయ్‌కుమార్, సుధాకర్, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పొట్టేళ్లు పంపిణీ

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లోని 25 మంది



లబ్దిదారులకు వైయస్సార్ క్రాంతి పథం తరపున 25 పొట్టేళ్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ కిరణ్‌కుమార్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ జిల్లా యాంకర్ పర్సన్ విక్టర్ ప్రకాష్ పాల్గొన్నారు.



జాతీయ జెండాతో పవన్‌కళ్యాణ్



వేదికపై పవన్‌కళ్యాణ్

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఆవిర్భావ సభ సాయంత్రం 6 గంటలకే ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ పవన్ రావడం చాలా ఆలస్యమైంది. 9.35 నిమిషాలకు పవన్ సభాప్రాంగణానికి చేరుకున్నారు. సాయంత్రమే బయల్దేరి సభావేదికకు చేరుకోవాలని పవన్ ప్లాన్ చేసుకున్నారు. సరిగ్గా సాయంత్రం 6 గంటలకు హాజరుకావాలని 'వారాహి' వాహనంపై బయల్దేరగా.. ర్యాలీలో భారీ సంఖ్యలో జనసైనికులు, ప్రజలు హాజరుకావడంతో నెమ్మదిగా సాగింది. ఆలస్యం కావడంతో పవన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఉయ్యూరు సమీపంలో 'వారాహి' దిగిన పవన్ కాన్వాయ్‌లో వెళ్లారు. అయినప్పటికీ ఆయన వెంటే వేలాది మంది అభిమానులు తరలివచ్చారు. కాన్వాయ్‌లో వెళ్లినప్పటికీ సమయం 9 గంటలు దాటిపోయింది. దీంతో సభావేదిక వద్ద వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు ఆయన రాకకోసం వేచి చూడాల్సి వచ్చింది. పవన్ ఎంతసేపటికీ రాకపోవడంతో అభిమానులు కాస్త అసంతప్తికి లోనయ్యారు. పవన్ ఆలస్యంగా వచ్చినా ఆయన సభాప్రాంగణంలోనికి అడుగుపెట్టడంతో అభిమానులు, కార్యకర్తలు, అనుచరులు ఈలలు, కేకలతో హోరెత్తించారు. 'జై పవన్.. జైజై పవన్.. జై జనసేన ' అంటూ నినదించారు. ఇక వీరాభిమానులు అయితే 'ఏపీకి.. కాబోయే సీఎం పవన్' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అభివాదం చేస్తూ పవన్ సభావేదికపైకి వచ్చారు. ఈ సందర్భంగా.. ఆత్మహత్య చేసుకున్న కౌలురైతుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఒక్కో కౌలురైతు కుటుంబానికి రూ.లక్ష చొప్పున చెక్కులు అందించారు. మీ అందరూ సంపూర్ణంగా అండగా నిలిస్తే జనసేన పార్టీ ఒంటరిగా 175 స్థానాలకు పోటీ చేస్తుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గజమాలలు వేయడం కాదు ఓట్లు వేయండి అని సూచించారు.





నాదెండ్ల మనోహర్



కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పరిధిలో కరోనా సమయంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించిన 15 మంది కార్మికుల్ని ఎపికాస్‌లో ఎక్కించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నూతనంగా తీసుకున్న 10 మందిలో అనర్హులను తీసివేయాలని డిమాండ్ చేస్తూ కొండపల్లి మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ ముందు సిఐటియు నాయకులు, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్‌లు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మహేష్ మాట్లాడుతూ అక్రమంగా తొలగించిన కార్మికులకు వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు చుట్టుకుదురు శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో కౌన్సిలర్ల కు విలువ ఇవ్వడం లేదని వాపోయారు. నూతన కమిషనర్ కూడా అధికార పార్టీ కనుసన్నల్లో నడవడం దారుణమన్నారు. ప్రజల సమస్యలను



పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేయడం లేదన్నారు.

పోరాటాలతో వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి

ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరావు



మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరావు

ప్రజాశక్తి-ఎ.కొండూరు: రైతులు పోరాడితేనే వ్యవసాయ రంగాన్ని కాపాడుకోగలుగుతామని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు పిలుపునిచ్చారు. మండలంలోని చీమలపాడు గ్రామ సమీపాన ఎస్.సోములు మామిడితోటలో మామిడి రైతుల సదస్సు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ మామిడి సాగు రాష్ట్రంలో ఆరు లక్షల ఎకరాల్లో ఉండగా ఒక్క ఎన్టీఆర్ జిల్లాలోనే లక్ష ఎకరాల్లో సాగౌతుందన్నారు. మామిడి రైతులు గడిచిన మూడు సంవత్సరాలుగా తామర పురుగు, నల్లి వంటి తెగుళ్ల వల్ల తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మామిడి రైతులను ప్రైవేటు వ్యాపారులు సూటు కమీషన్ పేరుతో 25 కిలోల వరకు తీసేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. పంటల బీమా మామిడి రైతులకు కూడా వర్తింపజేయాలని, ఉచిత బోర్ల పథకం అమలు చేయాలని, డ్రిప్ స్పింకర్ల పరికరాలు 90 శాతం సబ్సిడీపై ఇవ్వాలని, పండ్ల మార్కెట్లో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, ఉమ్మడి కృష్ణాజిల్లాలో మామిడి సాగు ఎక్కువగా ఉన్న మండలాల్లో జ్యూస్ ఫ్యాక్టరీలు నడపాలని, తెగుళ్ల వల్ల నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సదస్సులో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పివి.ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, ఎ.కొండూరు రైతు సంఘం కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పానెం ఆనందరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతు సంఘం ఎన్నిక

సదస్సులో భవిష్యత్తు కార్యాచరణ, ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించిన అనంతరం ఎన్టీఆర్ జిల్లా మామిడి రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా సిహెచ్ వీరారెడ్డి, కమిటీ సభ్యులుగా మీసాల సత్యం, నాగళ్ల నరసింహారావు, బండి వైకుంఠం, అత్తునూరి రామిరెడ్డి, సోమ యోహాను, వజ్రాల వెంకటరెడ్డి, పాములపాటి సత్యనారాయణ, మద్దిరెడ్డి మాధవరెడ్డి, నెక్కళపు నాగేశ్వరావు, ఆనుమోలు బాబురావు, లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిలిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నువ్వుల కృష్ణారెడ్డితో పాటు 15 మందితో నూతన కార్యవర్గం ఏర్పాటైంది.

ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు వెంటనే చెల్లించాలి

చిట్టూర్పు ఆర్‌బికెను ముట్టడించిన రైతులు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల పరిధిలోని చిట్టూర్పు రైతు భరోసా కేంద్రాన్ని గ్రామ రైతులు మంగళవారం ముట్టడించారు. ఆర్.బి.కే కి వచ్చిన మొవ్వ ఏడిఏ శ్యామల, ఏవో కె.మురళీకృష్ణలతో రైతులు మాట్లాడారు. జనవరి నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు ఆఫ్ లైన్‌లో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బిల్లుల నగదు వెంటనే చెల్లించాలని కోరారు. వర్షాభావ సూచన ఉందని వాతావరణ శాఖ సూచనలు చేస్తుంటే గ్రామంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడం తగదన్నారు. ప్రస్తుతం 40 ఎకరాలు కుప్పలు కొట్టి కళ్ళాల్లో ధాన్యం ఉన్నాయని, ఇవి కాకుండా చాలా వరకు ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, 16వ తేదీ నుంచి వర్ష సూచనలు ఉన్నాయని చెబుతున్నారని నష్టం జరిగితే మీరు పరిహారం చెల్లిస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయాల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. మా సమస్యలు పట్టించుకునే ప్రజాప్రతినిధులు, అధికారులు లేరని ఆగ్రహం వ్యక్తపరిచారు. కనీసం ఆఫ్ లైన్ లో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్‌లో నమోదు చేస్తే ఎప్పటికైనా నగదు వస్తుందని భరోసా ఉండేదని, ప్రస్తుతం అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో మరింత ఆందోళనగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఏఓ మురళీకృష్ణ సివిల్ సప్లయిస్ అధికారులకు ఫోన్‌చేస్తే ఆఫ్ లైన్ లో తీసుకున్న దానికి ఎవరు బాధ్యులని, రైతులు అమ్మిన దానికి తమకు సంబంధం లేదన్నారు. దీంతో రైతులు మరింత కోప్రోదిక్తులయ్యారు. అనంతరం ఏడిఏ మాట్లాడుతూ రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గుత్తికొండ వరప్రసాద్, మల్లుపెద్ది సాంబశివరావు, మల్లురెడ్డి జగదీష్ మల్లు వెద్ది ప్రవీణ్, పరుచూరి సాయి మోహన్, పరుచూరి ప్రసాద్, దాసరి సతీష్, యలవర్తి వంశీకృష్ణ, దాసరి ధీరజ్, దాసరి శివ వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న రైతులు

అనుకూలమైన వారికి ముందే చేయిస్తున్నారు

రైతులు ధాన్యం కొనుగోళ్ల విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని, కొడాలి పీఏసీఎస్ చైర్ పర్సన్ పరుచూరి రామకృష్ణ వారికి అనుకూలమైన వారికి ముందుగా వివరాలు గతంలో ఆర్.బీ.కెలో కూర్చుని నమోదు చేయించారని రైతు గుత్తికొండ వరప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఆర్.బీ.కేలో ఆయనకు పని ఏమిటని ప్రశ్నించారు. కొడాలి పిఏసీఎస్ పరిధిలో చిట్టూర్పు ఆర్.బీ.కే ఉండటంతో అధ్యక్షునిగా వచ్చి కూర్చుంటున్నారని రామకృష్ణ వివరించారు. అందరిని సమన్వయపర్చుకుని ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఏవో మురళీ కృష్ణ రైతులకు సమాధానమిచ్చారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ, వర్షంతో రైతులు నష్టపోతే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే మూడు, నాలుగు రోజు లు వర్షాలు పడతాయని వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ తరుణంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. వానలు పడి రైతులు నష్టపడితే దానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. 15 రోజుల నుండి రైతుల ఆఫ్ లైన్ ద్వారా రైస్ మిల్లుకు అమ్మిన ధాన్యం కొనడానికి ప్రభుత్వం నుండి ఏ రకమైన ఉత్తర్వులు రాలేదని అవి ఆన్లైన్ చేసి కొనుగోలు చేయాలని కోరారు. ప్రభుత్వ అనుమతితోనే నెల రోజుల క్రితం తోలిన ధాన్యం కూడా ఇంతవరకు ఆన్లైన్లో నమోదు చేయలేదన్నారు. రోజుకో విధానంతో రైతులను అవస్థలు పాలు చేస్తున్న విధానాలు మాని ఇంకా మిగిలిఉన్న 30 శాతం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. సకాలంలో డబ్బులు చెల్లించాలని బుద్ధ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారు : వీర్రాజు

ప్రజాశక్తి, మోపిదేవి:

రాష్ట్రంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని, వైసిపి పాలకులు ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు విమర్శించారు. మోపిదేవి శశి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆయన మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత నాగ పుట్టలో పాలు పోశారు. మండల పరిధిలోని చిరువోలులో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరువోలు బుచ్చిరాజు నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సోము వీర్రాజు మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిస్థితిని గమనిస్తే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినట్లుగా ఉందన్నారు. డిగ్రీ అర్హత ఉన్నవారికి మాత్రమే ఓటు హక్కు ఉండాల్సి ఉండగా 8,9,10 చదివిన వారు ఓటు హక్కు వినియోగించుకోవడం దారుణమన్నారు. డిగ్రీ అంటే అర్థం తెలియని వారు ఓటు హక్కు వినియోగించుకోవడం పట్ల రాష్ట్రస్థాయి అధికారులు సిగ్గు పడాలనారు. రౌడీయిజం, దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సోము పిలుపునిచ్చారు. త్వరలో బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 44 వేల పోలింగ్ కేంద్రాల్లో పదివేల శక్తి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి, జనసేన కలిసి పోటీ చేసి అధికారమే ధ్యేయంగా పని చేయనున్నట్లు సోము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివన్నారాయణ, జిల్లా అధ్యక్షులు రాజబాబు, అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జి తుంగల మురళీకృష్ణ, అడ్డంకి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సోము వీర్రాజు

మట్టి ఇసుక తవ్వకాలను నిరోధించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

కృష్ణా నది గర్భంలో మట్టి, ఇసుక, బుసుక తవ్వకాలు నిరోధించాలని టిడిపి నాయకులు సూచించారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.


మాట్లాడుతున్న నాయకులు

నదులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైనా ఉందన్నారు. కృష్ణానది గర్భంలో ఇష్టానుసారంగా ఇసుక, బుసుక తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలకు అవగాహన నిమిత్తం నదుల అంతర్జాతీయ కార్యాచరణ దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండే రాఘవ, బొచ్చు రఘునాథ్, యలవర్తి చిన్న, బర్మా శ్రీనివాసరావు, చెన్ను బాబూరావు, కొండవీటి పాండురంగారావు, రేపల్లె కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

పలుచోట్ల జాతీయ నులిపురుగుల నివారణా మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు మంగళవారంనాడు ఆరోగ్యం పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. కలెక్టరేట్ (కృష్ణా) : స్థానిక లేడీ యాంప్తిల్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం 10 వ తరగతి ఇంగ్లీషు పరీక్ష రాస్తున్న బాలికలను పలకరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ జి. గీతాబాయి, డిఇఓ తాహెరా సుల్తానా, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం జిల్లా కో- ఆర్డినేటర్ డాక్టర్ రత్నగిరి,13వ డివిజన్ కార్పొరేటర్ గాజుల శ్రీదేవి భగవాన్, లేడీ యాంప్తిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.మిటల్డా రాణి, డివైఇఒ యు వి సుబ్బారావు, ఎంఇఒ దుర్గాప్రసాద్, పలువురు డాక్టర్లు, వైద్య సిబ్బంది, లేడీ యాంప్తిల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


మచిలీపట్నంలో


కోడూరులో

ఉంగుటూరు(గన్నవరం) : పెద అవుటపల్లి గ్రామంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల, పొట్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిపి వి.సరోజినీ, ఎంపిడిఒ జి.ఎస్. వి శేషగిరిరావు బాల బాలికలకు నులి పురుగు మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం జగనన్న గోరు ముద్దను పరిశీలించారు. అత్కూరు పిహెచ్‌సి వైద్యాధికారి మనోహర్‌రెడ్డి, జితేంద్ర, హిమబిందు,పెద అవుటపల్లి ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** స్థానిక సంతరోడ్డులోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో 108 మంది విద్యార్థులకు మందులు వేసినట్లు ప్రిన్సిపాల్ సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. గుడ్లవల్లేరు పీ హెచ్ సి ఏఎన్ఎంలు రమాదేవి, శిరోమణి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** స్థానిక చైతన్య స్కూల్‌లో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీని ఎంపీడీవో విమాదేవి, అర్బన్ మెడికల్ ఆఫీసర్ ఎన్. తేజస్విని ప్రారంభించారు. **కోడూరు :** కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామంలోని చామర్తి ప్రకాశ్రాయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా ప్రతినిధులు అధికారుల సమక్షంలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. సర్పంచ్ వెన్న. పైని, స్వతంత్రపురం పిహెచ్‌సి వైద్యులు మౌనిక, కోడూరు తహశీల్దార్ లతీఫ్ పాషా, వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు మందులు పంపిణీచేశారు. వీరంకిలాకు పిహెచ్ వైద్యాధికారి డాక్టర్ అఖిల, కపిలేశ్వరపురం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మమత ఆధ్వర్యంలో ఆయా పిహెచ్‌సిల పరిధిలోని మంటాడ, తాడంకి, కృష్ణాపురం, లంకపల్లి గ్రామాల్లో పంపిణీ జరిగింది. వైసిపి నాయకులు కంబపు రాంబాబు, సిహెచ్.ఓ రమణ, పి హెచ్ ఎన్ రూన్సీ, తాడంకిలో అమ్మాజీ, ఐనపూరులో శివకుమారి, కృష్ణాపురంలో సుమలత, పమిడిముక్కలలో ఎంపిహెచ్‌వి ప్రియాంక, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** మండలంలోని యలమర్రు పిహెచ్‌సి కేంద్రంలో యలమర్రు ఉన్నత పాఠశాలలో డాక్టర్ కె.శ్రీనివాస్, డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఎంపిహెచ్ఎస్ ఎం.సాయికళ్యాణ్, జి.విజయ్, ఎంపిహెచ్ఎం, ఎఎన్ఎం కె.జ్యోతి, ప్రధానోపాధ్యాయుడు వరుణ్ కుమార్. సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ శారద, చంద్రశేఖర్, ఏవో ఎస్ వి రమణారావు, ప్రధానోపాధ్యాయురాలు, భవాని, మహిళా పోలీస్ ఉప్పలపాటి నాగలక్ష్మి, ఏఎన్ఎం వాణి తదితరులు పాల్గొన్నారు.


పమిడిముక్కలో

ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న జగన్ : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంత దిగజార్చారో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే ఉదాహరణ అని మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ వైసిపి అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఖూనీ అయ్యిందన్నారు. 175 సీట్లు గెలుస్తామన్న ముఖ్యమంత్రి ఎం ఎల్ సి ఎన్నికల్లో దొంగ ఓటర్లను జాయిన్ చేసి వేయించడం దేనికని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ అంటే భయం ఎందుకో చెప్పాలన్నారు. స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య అధికారాన్ని అడ్డం పెట్టుకుని నియోజకవర్గంలో అడ్డగోలుగా అడ్డదారిలో దోచుకుంటున్నారని ఆరోపించారు.



స్త్రీ శక్తి రుణాల్లో గోల్‌మాల్

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనిటీ కో ఆర్డినేటర్ నుంచి స్త్రీ నిధి సొమ్మును రికవరీ చేయకపోగా, మీరే కట్టుకోవాలని కొత్తగా వచ్చిన కమ్యూనిటీ కో ఆర్డినేటర్ చెప్పడం సరికాదన్నారు. మహిళలు కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టి స్త్రీ నిధి రుణాలు చెల్లిస్తున్నారని అన్నారు. అవినీతి వ్యవహారాలకు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అధికారులు తమకు సంబంధం లేదని చెప్పడం సరికాదన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లపై గ్రామాల్లో ఏం జరుగుతోందనే విషయంపై ఆరా తీయాల్సిన బాధ్యత ఉందన్నారు. గతంలో వేరే మండలంలో అవినీతి చేసిన కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌ను ఈ మండలం బాధ్యతలు అప్పగించడం వెనుక కారణమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో లెక్కలు చూశామని, మళ్లీ ఇప్పుడు చూడాలని అధికారులు మాట దాటవేస్తున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌పై ఉందన్నారు. ప్రత్యేకంగా విచారణ జరపాలని అన్నారు. కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌ని సస్పెండ్ చేశామనే పేరుతో తప్పుకోవడం సరికాదని, ఆమె వాడిన డబ్బులు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు శైలజ, వీరమ్మ, వనజ, సునీత, రేణుక, ఆదిలక్ష్మి, రోజా, పుష్ప, మల్లేశ్వరి, శిరీష, సరళతోపాటు జొన్నపాడు, నూతలపాడు గ్రామాల నుంచి 13 గ్రూపుల మహిళలు పాల్గొన్నారు.

పెదమోదుగుపల్లి గ్రామ పంచాయితి

టెండర్ ప్రకటన **తేది:12-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, వత్సవాయి మండలం పెదమోదుగుపల్లి గ్రామ పంచాయితిలో కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. ది.16-03-2023 వ తేదీ ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు గ్రామ పంచాయితి కార్యాలయంలో పంచాయితి కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతిపొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 2 గం॥లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాల కొరకు కార్యాలయం పనిచేయువేళల యందు పంచాయతి కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	కావలసిన వ్యక్తులు	డిపాజిట్
1.	మంచినీటి సరఫరా నిర్వాహణకు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
2.	వీధి దీపాల నిర్వాహణ ఎలక్రీషియన్	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం// ఎస్.కె. చాందా సాహెబ్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, పెదమోదుగుపల్లి

గ్రామ పంచాయితీ కార్యాలయము-పురిటిగడ్డ

టెండరు నోటీసు

తేది: 17-3-2023

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం, పురిటిగడ్డ గ్రామ పంచాయతీ లో దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు రోజువారి వేతనంపై కాంట్రాక్టు పద్ధతిపై ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు అనగా ఒక సంవత్సర కాలము పనిచేయుటకు అర్హులైన వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.17-3-2023వ తేదీన మధ్యాహ్నం 3.00 గం.ల నుండి మధ్యాహ్నం 4.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయమునందు పంచాయతి కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. టెండర్లు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదును టెండరుకు జతపర్చవలెను. వచ్చిన టెండర్లు అదేరోజు సాయంత్రం 4.30 గం.లకు టెండరుదారు సమక్షంలో తెరువబడును. ఇతర వివరములు గ్రామపంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

టెండరు షెడ్యూలు

వ.నెం.	పని వివరము	చెల్లించవలసిన ధరావత్తు
1.	రక్షిత మంచినీటి పథకం మోటారు ఆపరేటరు -1	రూ. 1000/-లు
2.	గ్రామపంచాయతీ ఏరియాలో వీధిలైట్లు రిపేరుల చేయుట ఎలక్ట్రీషియన్-1	రూ. 1000/-లు
3.	గ్రామపంచాయతీ కార్యాలయ స్వీపరు-1	రూ. 1000/-లు

నోట్: సదరు టెండరు విషయంలో గతంలో అనుభవము వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లించబడును.

పి.రాంబాబు,
పంచాయతీ కార్యదర్శి,
పురిటిగడ్డ గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, పుల్లూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 16/2023 **తేది : 14-3-2023**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పుల్లూరు గ్రామపంచాయతీ నందు కాంట్రాక్ట్ లేబర్ సప్లయ్ నిమిత్తం అనుభవం గల ఏజెన్సీ లేదా సప్లై దారుల నుండి 2023 24 ఆర్థిక సంవత్సరం అనగా (ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు) ఈ దిగువ షెడ్యూల్లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది.18-03-2023 తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు సీల్డ్ టెండర్లు సదరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని మరియు వారి అనుమతి పొందిన వారు స్వీకరించబడును. టెండర్ దాఖలు చేయువారు నిర్ణీత టెండర్లు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్ దారుల సమక్షంలో అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు అప్పటికి హాజరైన టెండర్ దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. టెండర్ షరతులు ఇతర వివరాలకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ -7 మరియు వీధి దీపాల నిర్వహణ పనులు-1	01-04-2023 నుండి 31-03-2024 వరకు	2,000/-

గమనిక : 1) గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం॥కొనకాల నాగ మల్లేశ్వరి
సర్పంచ్,
గ్రామపంచాయతీ పుల్లూరు

సం॥ బి.శైలజ
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ పుల్లూరు

గ్రామపంచాయతీ కార్యాలయం, మొర్సుమిల్లి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 16/2023 **తేది : 14-3-2023**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమిల్లి గ్రామపంచాయతీ నందు కాంట్రాక్ట్ లేబర్ సప్లయ్ నిమిత్తం అనుభవం గల ఏజెన్సీ లేదా సప్లై దారుల నుండి 2023 24 ఆర్థిక సంవత్సరం అనగా(ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు) ఈ దిగువ షెడ్యూల్లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది.20-03-2023 తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు సీల్డ్ టెండర్లు సదరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని మరియు వారి అనుమతి పొందిన వారు స్వీకరించబడును. టెండర్ దాఖలు చేయువారు నిర్ణీత టెండర్లు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్ దారుల సమక్షంలో అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు అప్పటికి హాజరైన టెండర్ దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. టెండర్ షరతులు ఇతర వివరాలకు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోనవచ్చును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ -7 మరియు వీధి దీపాల నిర్వహణ పనులు-1	01-04-2023 నుండి 31-03-2024 వరకు	2,000/-

గమనిక : 1) గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.

సం॥ మాడపాటి రమాదేవి
సర్పంచ్
మొర్సుమిల్లి గ్రామపంచాయతీ

సం॥ బి.శైలజ
పంచాయతీ కార్యదర్శి,
మొర్సుమిల్లి గ్రామపంచాయతీ

MISSING FDR□S

I Geetanjali Arya, D/o Bhagavan Das, aged 48 years, residing at D.No 28-1-27/1, Deccan Law House, Near Hotel Raj Towers, Eluru Road, Vijayawada, NTR District, AP on 01-03-2023 while i was going to Xerox shop from my residence in 3 town police station limits, I lost my cover containing my original FDRs of the Dugra Co-Operative Urban Bank Limited. The Original Deposit receipts with account no. 93078,93079 are lost. inspite of my best efforts i was unbale to trace it and it is lost beyond recovery. if anyone finds the above mentioned Original Deposit receipts with account no. 93078,93079 then kindly inform to the above mentioned address or cell no. 9848134472.

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు కృష్ణాజిల్లా జడ్జి గారి కోర్టులో
GW OP NO.1/2023

Between:-
అబ్దుల్ గఫార్ .....పిటీషనర్
మరియు
1.షేక్ రేష్మా, తండ్రి షేక్ బాబు, ముస్లిం, డోర్ నెం.13-151, చందమామ పేట, అశోక్ నగర్, నందిగామ, ఎన్టిఆర్ జిల్లా.
2.షేక్ బాబు, షేక్ రేష్మా తండ్రి గారు, ముస్లీం,డోర్ నెం.13-151, చందమామ పేట, అశోక్ నగర్, నందిగామ, ఎన్టిఆర్ జిల్లా.
3.షేక్ వహిదా,భర్త షేక్ బాబు, ముస్లిం,డోర్ నెం.13-151, చందమామ పేట, అశోక్ నగర్, నందిగామ, ఎన్టిఆర్ జిల్లా. ...రెస్పాండెంట్స్

పై నెంబరు పిటీషన్ లో పిటీషనర్ అయిన అబ్దుల్ గఫార్ గార్డియన్ అండ్ వార్డ్స్ యాక్ట్ ప్రకారం పై కోర్టు లో పిటీషనర్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటీషన్ లో రెస్పాండెంట్స్ కు సదరు నోటీస్ పబ్లికేషన్ ద్వారా శ్రీ కోర్టు వారు తెలియజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. ది.24.3.2023వ తేదీన వాయిదా కలదు. కావున మీరు ఆ రోజున ఉదయం గం.10.30.ని.లకు మీరు గాని, మీ న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 24.3.2023.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//

ఇట్లు
వి.లక్ష్మీ నారాయణ,
సిహెచ్ శ్రీనివాసరావు,
న్యాయవాదులు, నందిగామ.

నందిగామ
ది.13-3-2023.

In The Court Of The Hon'ble Dist Judge (M.A.C.T.) At Karimnagar

M.V.O.P.No. 64 of 2021

Between:
Chennuru Chinna Lingam & Others ***...Petitioners***
AND
Mahammed Bilal Ahamad & Others ***...Respondents***

TO: Respondent No-2:
R-2: **Sri Dokala Piru Babu, S/o. Krishna Rao, Now age 41 Years, Occ: Business, Owner of the Lorry Bearing No. AP-16-TF-5679, R/o. H.No. 3-136, Poulpeta, Kalidindi, Krishna Dist., Andhar Pradesh State.**

Whereas the above named petitioners, filed a petition for grant of compensation ageinst the Respondents No. 1 to 4, R-2 is intentionally avoiding to recieve the same and same is posted on 12-04-2023 for your appearance and counter if any.

Take notice, that the above **M.V.O.P. is posted on 12-04-2023 at 10:30 AM for your appearance** and counter if any and in case of your failure to appear by person, or through an Advocate on the said date time, before the court mentioned above, the matter will be heared and determined in accordance with law.

// By Order Of The Court //

GADDAM LAXMAN
Advocate, H.No.10-4-288/2,
Near SR.Girls Jr. College,
Vavilalapally, Karimnagar-505 001.
Cell: 94411 22604

దేచుపాలెం గ్రామ పంచాయితి

టెండర్ ప్రకటన **తేది:12-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, వత్సవాయి మండలం దేచుపాలెం గ్రామ పంచాయితిలో కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. ది.16-03-2023 వ తేదీ ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు గ్రామ పంచాయితి కార్యాలయంలో పంచాయితి కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతిపొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 3 గం॥లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాల కొరకు కార్యాలయం పనిచేయువేళల యందు పంచాయతి కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	కావలసిన వ్యక్తులు	డిపాజిట్
1.	పారిశుధ్య నిర్వాహణకు స్వీపర్లు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
2.	మంచినీటి సరఫరా నిర్వాహణకు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
3.	వీధి దీపాల నిర్వాహణ ఎలక్రీషియన్	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం// బొల్లం నారాయణ ప్రసాద్,
సర్పంచ్
గ్రామ పంచాయతి, దేచుపాలెం

సం// ఎస్.కె. చాందా సాహెబ్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, దేచుపాలెం

చినమోదుగుపల్లి గ్రామ పంచాయితి

టెండర్ ప్రకటన **తేది:12-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, వత్సవాయి మండలం చినమోదుగుపల్లి గ్రామ పంచాయితిలో కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. ది.16-03-2023 వ తేదీ ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు గ్రామ పంచాయితి కార్యాలయంలో పంచాయితి కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతిపొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 3.30 ని॥లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాల కొరకు కార్యాలయం పనిచేయువేళల యందు పంచాయతి కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	కావలసిన వ్యక్తులు	డిపాజిట్
1.	మంచినీటి సరఫరా నిర్వాహణకు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
2.	వీధి దీపాల నిర్వాహణ ఎలక్రీషియన్	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం// నెలవెల్లి వెంకటప్పయ్య
సర్పంచ్
గ్రామ పంచాయతి, చినమోదుగుపల్లి

సం// ఎస్.కె. చాందా సాహెబ్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, చినమోదుగుపల్లి

మక్కపేట గ్రామ పంచాయితి

టెండర్ ప్రకటన **తేది:12-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, వత్సవాయి మండలం మక్కపేట గ్రామ పంచాయితిలో కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. ది.16-03-2023 వ తేదీ ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు గ్రామ పంచాయితి కార్యాలయంలో పంచాయితి కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతిపొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 3 గం॥లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాల కొరకు కార్యాలయం పనిచేయువేళల యందు పంచాయతి కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	కావలసిన వ్యక్తులు	డిపాజిట్
1.	పారిశుధ్య నిర్వాహణకు స్వీపర్లు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
2.	మంచినీటి సరఫరా నిర్వాహణకు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
3.	వీధి దీపాల నిర్వాహణ ఎలక్రీషియన్	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం// గూడేటి శారమ్మ
సర్పంచ్
గ్రామ పంచాయితి, మక్కపేట

సం// కొమరగిరి సంక్రాంత్
పంచాయితి కార్యదర్శి
మక్కపేట, వత్సవాయి మండలం

కంభంపాడు గ్రామ పంచాయితి

టెండర్ ప్రకటన **తేది:12-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, వత్సవాయి మండలం కంభంపాడు గ్రామ పంచాయితిలో కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది.01-04-2023 నుండి 31-03-2024 వరకు సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. ది.16-03-2023 వ తేదీ ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు గ్రామ పంచాయితి కార్యాలయంలో పంచాయితి కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతిపొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 4 గం॥లకు హాజరైన టెండరు దార్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాల కొరకు కార్యాలయం పనిచేయువేళల యందు పంచాయతి కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వరుస క్రమం	పనివివరాలు	కాలపరిమితి	కావలసిన వ్యక్తులు	డిపాజిట్
1.	పారిశుధ్య నిర్వాహణకు స్వీపర్లు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
2.	మంచినీటి సరఫరా నిర్వాహణకు	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-
3.	వీధి దీపాల నిర్వాహణ ఎలక్రీషియన్	01-04-2023 నుండి 31-03-2024	1	1,000/-

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం// బేతపూడి పున్నమ్మ
సర్పంచ్
గ్రామ పంచాయతి, కంభంపాడు


సం// కొమరగిరి సంక్రాంత్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయతి, కంభంపాడు

పాస్టర్లకు గౌరవవేతనం ఇవ్వాలి

సజ్జల రామకృష్ణారెడ్డిని కోరిన డాక్టర్ జాన్‌బెన్నీలింగం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

అర్హులైన పాస్టర్స్‌కు గౌరవ వేతనం మంజూరు కోసం తాడేపల్లిలో ఎపి ప్రభుత్వ సలహాదారులైన సజ్జల రామకృష్ణారెడ్డిని మంగళవారం అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జాన్ బెన్నీ లింగం మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. రాష్ట్రంలో పేద దైవ సేవకులకు గౌరవ వేతనం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మొదటి దశలో 5196 మందికి విడుదల చేశారని వివరించారు. రాష్ట్రంలో పేద పాస్టర్లు 40 వేల మంది కంటే ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. అర్హులైన వారు గౌరవ వేతనం కోసం దరఖాస్తు చేసుకోటానికి అవకాశం కల్పించాలని కోరానన్నారు. తమ అభ్యర్థన స్వీకరించిన సజ్జల రామకృష్ణారెడ్డి తమ పార్టీ పేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. అర్హులైన వారంతా నూతనంగా గౌరవ వేతనం కోసం దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీనికిగాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పాస్టర్లు, సంఘం తరపున డాక్టర్ జాన్ బెన్నీ లింగం ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.



సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన జాన్‌బెన్నీలింగం

టిడ్కో లబ్ధిదారులకు రుణాలు ఇవ్వాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్-కృష్ణా

గుడివాడలో టిడ్కో గృహ లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఆర్ డివోలు, టిడ్కో అధికారులు బ్యాంకర్లతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి గుడివాడలో టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పన, లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌భాషా

టిడ్కో గృహ సముదాయంలో మౌలిక వసతుల కల్పన దాదాపు పూర్తి కావొచ్చిందన్నారు. పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. టిడ్కో లబ్ధిదారులకు రుణాల మంజూరుకు సంబంధించి వివిధ బ్యాంకులకు 7,077 దరఖాస్తులు సమర్పించగా 5,733 మందికి రూ.160 కోట్లు రుణాలు మంజూరు చేయగా మిగతా 1,337 మంది మంజూరు చేయాల్సివుందన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ డిఎ పిడి, మెప్మా పిడి ఇన్చార్జి పి.ఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు. టిడ్కో ప్రాజెక్టు ఆఫీసర్ చిన్నోడు, గుడివాడ ఆర్ డివో పద్మావతి, ఎల్ డిఎం. సాయిరామ్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

వైసిపికి ఎంపిటిసి సభ్యుడు రాజీనామా

నాదెండ్ల సమక్షంలో జనసేనలో చేరిక

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండలంలో అధికార పార్టీ వైసీపీకి భారీ షాక్ తగిలింది. అధికార పార్టీకి చెందిన సాలెం పాలెం ఎంపిటిసి సభ్యులు, మత్స్యకార నేత లంకె భాస్కరరావు తన అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. సోమవారం సాయంత్రం మచిలీపట్నంలోని జనసేన పార్టీ ఆవిర్భావ సభ వద్ద జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ సమక్షంలో జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. గత కొద్ది రోజుల కిందట నుండి జనసేన పార్టీలో చేరడానికి సిద్ధమైనప్పటికీ స్థానిక పార్టీ నేతలు ఆయనను బుజ్జగించడంతో ఆగిపోయారు. కొద్దిరోజుల నుండి కూడా పార్టీపై అసంతృప్తి ఉండడంతో సోమవారం సాయంత్రం మచిలీపట్నం జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరిగే ప్రదేశం వద్ద జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ మనోహర్ సమక్షంలో జనసేన పార్టీ కండవాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా లంకె భాస్కర రావుని జనసేన పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. లంకె భాస్కర్ రావుతో పాటు సైకం అర్జున్ రావు, సైకం రాజశేఖర్, విశ్వనాథపల్లి రామకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి, అవనిగడ్డ నియోజకవర్గ సమన్వయకర్త రాయపూడి వేణుగోపాలరావు, కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య తదితరులు ఉన్నారు.



నాదెండ్ల మనోహర్ సమక్షంలో చేరిన లంకె భాస్కరరావు

ఆలిండియాస్థాయిలో గుడ్లవల్లేరు పాలిటెక్నికల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

నాల్గో ఆలిండియా సౌత్ జోన్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ అథ్లెటిక్స్ 2022-23 మీట్‌లో ఆంధ్రప్రదేశ్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకోవడంలో రాష్ట్రం తరపున గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.వి.వి.సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వి ఎస్ ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ వేదికగా ఈనెల 11, 12 తేదీల్లో తెలంగాణ ప్రభుత్వ దక్షిణ భారత రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఈ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఈ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించిన వారిలో 11 మంది విద్యార్థులు గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ వారే కావడం విశేషం. ఆంధ్రప్రదేశ్‌కు బాలుర చెస్ 200 మీటర్లు, 400 మీటర్లు, 4x 400 మీటర్లు, రన్నింగ్‌లో బంగారు పతకాలు గెలిచి, బాలికల వాలీబాల్, టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లలో విన్నర్స్ గా నిలిచి ఆంధ్ర రాష్ట్ర క్రీడా ఖ్యాతిని దక్షిణ భారతదేశ నలుమూలల వ్యాప్తి చేశారు. బహుమతి సాధించిన విద్యార్థులను, వారికి సహకరించిన ఫిజికల్ డైరెక్టర్ వి.శ్రీనివాసరావు, కె.పిచ్చయ్యలను పాలిటెక్నిక్ యాజమాన్య సభ్యులు, ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్ఎస్ఎస్‌వి రామాంజనేయులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.



గెలుపొందిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

యాప్‌లో ఉపాధి కార్మికుల హాజరు నమోదు : ఎంపి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కార్మికుల హాజరు కోసం ఎన్ఎంఎంఎస్ యాప్ వినియోగిస్తున్నారని బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)లో నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌ను (ఎన్ఎంఎంఎస్) పురస్కరించుకుని మంగళవారం పార్లమెంట్ సమావేశంలో కేంద్రప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ ను బందరు ఎంపి పలు ప్రశ్నలు అడిగారు. 2023 జనవరి 1 నుండి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ లో కార్మికుల హాజరు కోసం వినియోగిస్తున్న ఎన్ఎంఎంఎస్ యాప్ సంబంధించి వివరాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సమాధానమిస్తూ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ లో ఎన్ఎంఎంఎస్ యాప్ అన్ని పనులకు (వ్యక్తిగత లబ్ధిదారుల పథకాలు, ప్రాజెక్టులు మినహా) హాజరును 01 జనవరి, 2023 నుండి రాష్ట్రం, యూటిలకు నిర్ధారించాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. యాప్ కార్మికుల జియో-ట్యాగ్ చేయబడిన ఫోటోగ్రాఫ్‌లతో పాటు హాజరును సంగ్రహించే బాధ్యత వర్క్ సైట్ సూపర్‌వైజర్‌లకు ఉంటుందని తెలిపారు. రాష్ట్రాలు, యుటిలు కోరిన విధంగా, ఎన్ఎంఎంఎస్ యాప్ సాఫీగా మారేలా చేయడానికి మంత్రిత్వశాఖ రాష్ట్రాలు, యుటిలకు శిక్షణను అందిస్తోందని చెప్పారు. ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను రియల్ టైమ్ ప్రాతిపదికన ఎన్ఐసి, రూరల్ డెవలప్‌మెంట్‌తో తీసుకుంటారని వివరించారు. రాష్ట్రాలు, యూటీలు అభ్యర్థించిన కొత్త నిబంధనలు, సూచనలు పొందు పరచబడుతున్నాయని తెలిపారు. ఎన్ఎంఎంఎస్ దరఖాస్తుకు సంబంధించిన అన్ని సమస్యలు ఎప్పటికప్పుడు సమీక్షించి, పరిష్కరించ బడతాయన్నారు. హాజరు మొదటి ఫోటోగ్రాఫ్ అప్‌లోడ్ చేసిన 4 గంటల తర్వాత రెండవ ఫోటోగ్రాఫ్ క్యాప్చర్ చేయడానికి ఎన్ఎంఎంఎస్ అప్లికేషన్ సవరించబడిందన్నారు. ఇది హాజరు, ఛాయాచిత్రాలను సంగ్రహించడానికి నిర్దిష్ట సమయ బిందువు అవసరాన్ని తగ్గించిందని తెలిపారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్(గన్నవరం)

అమరావతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో వృద్ధులు, అనాథలు, వికలాంగులకు మంగళవారంనాడు అన్నదానం జరిగింది. హనుమాన్ జంక్షన్‌కు చెందిన ఆకుల సునీత రాము దంపతుల పెళ్లి రోజు సందర్భంగానూ, కోట వారి చేయూత ఫౌండేషన్ ఛైర్మన్ కోట సురేష్ కుమారుడు యశ్వంత్ పుట్టినరోజు



అన్నదానం చేస్తున్న ఆకుల రాము సునీత దంపతులు

సందర్భంగా జంక్షన్ నాలుగు రోడ్ల వెంబటి ఈ అన్నవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోట సురేష్, రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీం భాష, జిల్లా కన్వీనర్ తిరుమలశెట్టి రవి, మండల కమిటీ కన్వీనర్ కాలి కిరణ్ బాబు, సహాయ కార్యదర్శి వంపుగాని రాజా రమేష్, సభ్యులు నూకల శ్రీకాంత్, కాంపాటి ప్రసాద్, ఆకుల రాము, ఆకుల సునీత, ఆకుల ఏంజెల్, చెరుకూరి స్వర కుమారి, అవిర్నేని జ్ఞాన ప్రకాష్(వీరయ్య), సిలారపు ఏసురత్నం తాడి రంగారావు షేక్ కబీరా, నలగామ రాజు, పాల్గొన్నారు.

శిలువమార్గ యాత్ర

గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని తట్టివర్రులోని (ఆర్‌సిఎం) చర్చి ఆధ్వర్యంలో విచారణ గురువు ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహాయ గురువు ఫాదర్ రవికాంత్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం యాత్రను ప్రారంభించారు. సిస్టర్లు, ఉపదేశకులు సబ్బాష్టియన్, భాస్కర్, ఆంతోని, క్రీసురాజు, కిరణ్, సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



నేడు ఉచితవైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం

బుధవారంనాడు పెన్షన్ దారులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని గన్నవరం రిటైర్డ్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఆవుటపల్లి మోహనరావు, సెక్రటరీ వల్లి సాహెబ్ తెలిపారు. గన్నవరం బుద్ధవరం రోడ్డులోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో కృష్ణ సాయి డెంటల్ డాక్టర్లు, విజయవాడ వారు మ్యాక్స్ విజన్ కంటి డాక్టర్లు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన 'బార్' సభ్యులు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అమర్తల సోమేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.వి.శేషసాయిను మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. గన్నవరం బార్ అసోసియేషన్ సభ్యులు, లీగల్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ దాసరి భాగ్యలక్ష్మి, సెక్రటరీ రామకూరి ప్రకాశరావు, న్యాయవాది రమిశెట్టి విమల్‌కుమార్ పాల్గొన్నారు.



శేషసాయిని కలిసిన బార్ అసోసియేషన్ న్యాయవాదులు

31లోపు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వెహికల్ డిపో జనరల్ బాడీ సమావేశంలో కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ: వెహికల్ డిపోలో స్థానిక కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈనెల 31 లోపు పరిష్కరించకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సి వస్తోందని వెహికల్ డిపో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాద్ హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 17న (శుక్రవారం) మునిసిపల్ కార్పొరేషన్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ వెహికిల్ డిపో కార్మికుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం జరిగింది. అనంతరం వెహికల్ డిపో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇ.ఇ) సత్యనారాయణకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ...వెహికల్ డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని, పలు రూపాల్లో వివరించినా వెహికల్ డిపో అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని, ఇప్పటికయినా పరిష్కరించకపోతే ఈ నెల 31 తరువాత ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సి వస్తోందని హెచ్చరించారు. కార్మికులు తాగడానికి, సేద తీరడానికి, వెహికల్స్ పార్కింగ్ చేసుకోవడానికి కనీసమైన సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎక్సెల్‌ప్లాంట్‌లో టాయ్‌లెట్స్, షెడ్ లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిందాల్ కంపెనీ వద్ద మంచినీరు, నీడ లేక అక్కడా కూడా కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. 23 మంది సిఎన్‌జి డిపో డ్రైవర్లకు యూనిఫామ్ ఇవ్వాలన్నారు. అంతేగాక కార్మికులందరికీ ఆదివారం ఫుల్‌డే సెలవు ఇవ్వాలని కోరారు. నలుగురు పిహెచ్ డ్రైవర్లను రెగ్యులరైజ్ చేస్తూ డ్రైవర్లగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. ఆనాధ శవాల తరలింపుకు స్ట్రక్చర్ ఇవ్వాలని కోరారు. కాంట్రాక్ట్


మాట్లాడుతున్న కాశీనాథ్

కార్మికులకు యూనిఫామ్, సబ్బులు, కుట్టుకూలి ఇవ్వాలని, అలాగే క్లీనర్లుగా లైసెన్స్ పొందిన వారికి డ్రైవర్లగా ప్రమోట్ చేసి, జీతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిపోలో పార్కింగ్ సమస్యను పరిష్కరించాలన్నారు. కార్మికులకు పని భారం తగ్గించాలని, న్యాయమైన వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు నిలుపుదల చేయాలని అన్నారు. పలుసార్లు అధికారులను కలిసి విన్నవించినా పట్టించుకోవడం లేదని, కార్మికుల సమస్యలపై ఈ నెల 17న విఎంసి వద్ద జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెహికల్ డిపో యూనియన్ జనరల్ సెక్రటరీ ధనకొండ వెంకటేశ్వర్లు, అధ్యక్షులు హరిబాబు, వీరబాబు, కరిముల్లా, ఇమానుయేలు తదితరులు పాల్గొన్నారు.

ముందుగానే గుర్తిస్తే గ్లకోమాకు చికిత్స సులువు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సత్వర నేత్ర పరీక్ష ద్వారా



గ్లకోమా వలన సంభవించే అంధత్వ నివారణ చేయవచ్చని ఎల్‌వి. ప్రసాద్ నేత్ర వైద్యశాల కంటి వైద్యులు డాక్టర్ దీప్తి మొల్లేటి అన్నారు. తాడిగడపలోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాలలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ హాస్పటల్ ప్రతి ఏటా కంటి సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా చిన్నారులకు వచ్చే కంటి సమస్యలు, అలాగే పెద్ద వారికి వచ్చే కంటి సమస్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియచేస్తున్నామన్నారు. కంటికి సంబంధించి ప్రదాన సమస్య గ్లకోమా గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్లకోమాను త్వరగా గుర్తించడంతో పాటు చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. గ్లకోమా గురించి అవగాహణ కల్పించాలనే ఉద్దేశంతో ఈ నెల 19వ తేదీన ఉదయం ఏడు గంటలకు అవగాహనా నడక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గ్లకోమాకు వివిధ దశల నుండి మందులు, లేజర్ చికిత్సతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్స ద్వారా కూడా నయం చేయవచ్చని తెలిపారు.

అక్షరాస్యత పెంపు దిశగా డిబిఎస్ ఫౌండేషన్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సామాజిక రక్షణ, అక్షరాస్యత పెంపు దిశగా డిబిఎస్ ఫౌండేషన్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని సంస్థ నిర్వాహకులు రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రోజువారీ వేతన, గృహ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, పారిశుధ్య కార్మికులు అడ్డడుగు వర్గాల కోసం సామాజిక రక్షణ, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ తగిన విధంగా ప్రోత్సాహం అందించాలన్నదే ఈ కార్యక్రమం ప్రదాన ఉద్దేశమని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

వక్ఫ్ బోర్డు చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: మైనారిటీల సంక్షేమానికి మరింతగా నిధులు కేటాయించి అభివద్ధి చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడం ఎంతో సంతోషకరని ఎన్‌టిఆర్



జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. వించిపేట నైజాంగేటు సెంటర్లో స్థానిక మైనారిటీ నాయకుడు షేక్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్, డైరెక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హబీబుల్లా, ఇమామ్ ఖాన్, అహ్మద్, గౌస్ బాషా, బాషా ఖాన్, సల్మా సుల్తానా, షేక్ షబ్బీర్, జబి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం తరలివెళ్లిన జనసైనికులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: జనసేన పార్టీ 10వ ఆవిర్భావ సభకు విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకటమహేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో కార్యకర్తలు మంగళవారం మచిలీపట్నంనకు తరలివెళ్లారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ముఖ్యంగా యువకులు జనసేన జెండాలు బైక్‌లకు కట్టుకుని నగరమంతా తిరుగుతూ సందడి చేశారు. కాబోయే సీఎం పవన్ అంటూ నినాదాలు చేశారు.



చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న దుర్గారావు

ప్రజాశక్తి-విజయవాడ

ఆటో, మోటార్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే నెల 5న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమంలో ఆటో, మోటార్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ పార్సిల్ ఆఫీస్ ఆటో స్టాండ్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం బి. ఆర్. టి. ఎస్ రోడ్డులోని నండూరు ప్రసాదరావు భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) రాష్ట్ర కోశాధికారి కె. దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, మోడీ ప్రభుత్వ విధానాలు ఫలితంగా ఆటో, మోటార్ రంగాలు తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుకుంటూ పోతుందని అన్నారు. ఆటో, మోటార్ కార్మికుల ఆదాయం మాత్రం పెరగటం లేదని దీనికి కారణం బి.జె.పి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ ఆటో వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం. హనుమంతరావు, రైల్వే స్టేషన్ పార్సెల్ ఆఫీస్ ఆటో స్టాండ్ అధ్యక్షులు పి.తిరుపతయ్య, కోశాధికారి బి, వెంకటేశ్వరరావు, నాయకులు ఎం. కొండ, జి. తిరుమల, ఎస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పూల మార్కెట్ రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక విజయవాడ నగరపాలక సంస్థ దగ్గర నుండి పూల మార్కెట్ వరకు ఉన్న రోడ్డును రూ.41.25 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును మంగళవారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో స్టేడియంను కూడా శరవేగంగా నిర్మించేందుకు కషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు పాల్గొన్నారు.

టిడిపి అధికార ప్రతినిధిగా సయ్యద్ అన్వర్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకుడు ఎస్.కె సయ్యద్ అన్వర్ ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి కమిటీలో అధికార ప్రతినిధిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా పార్లమెంటు అధ్యక్షులు నెట్టెం రఘురాం, నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ అన్వర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి చేపట్టే ప్రజా పోరాటాలు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

సరిహద్దు రాళ్లు త్వరగా ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కంచికచర్ల: జగనన్న భూ రక్ష పథకంలో భాగంగా రీసర్వే పూర్తి కావడంతో భూముల్లో హద్దు రాళ్ల ఏర్పాటు కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. పరిటాలలో రైతులకు పట్టాలు కూడా అందజేశారు. మంగళవారం నందిగామ ఆర్డీవో రవీంద్ర సర్వే రాళ్ల ఏర్పాటు పనులు పరిశీలించారు. త్వరగా రాళ్ల ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.రాజకుమారి, ఆర్ఐ శిరీష, సర్వేయర్ బసవరావు పాల్గొన్నారు.

ఏప్రిల్ 28, 29 తేదీల్లో గ్లోబల్ ఫుట్ బాస్కెట్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు, రైతుకి గిట్టుబాటు ధర, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలలో మెరుగైన దేశాన్ని నిర్మించటం గ్లోబల్ ఫుడ్ బాస్కెట్ 2023 లక్ష్యమని గ్లోబల్ ఫుడ్ బాస్కెట్ 2023 నిర్వాహకులు తెలిపారు. మంగళవారం పైపుల రోడ్డులోని ఆహ్వానం కన్వెన్షన్‌లో గ్లోబల్ ఫుడ్ బాస్కెట్ బ్రోచర్‌ను స్థానిక ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత యువ పారిశ్రామికవేత్తలు, వారి ఆవిష్కరణలకు రాష్ట్రం స్వర్ణధామమని అన్నారు. ఏప్రిల్ 28, 29వ తేదీల్లో అంతర్జాతీయ గ్లోబల్ ఫుడ్ బాస్కెట్ కార్యక్రమం జరగడం సంతోషదాయకమని, విజయవాడలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి 20 దేశాల నుండి వ్యవసాయ రహదారిత పారిశ్రామికవేత్తలు పలువురు పాల్గొనడం శుభపరిణామమన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ మహిళలకు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రాధాన్యత ఉందని, మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మాన్యుఫాక్చురర్స్ సర్వీసెస్, మార్కెటింగ్ ఎంట్రప్యన్యూర్స్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఎమ్ఎస్ఎమ్ఈసిసి), వరల్డ్ అసోసియేషన్ ఫర్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్(డబ్ల్యుఎఎస్ఎమ్ఈ) సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిరంజీవి చౌదరి ఐఎఫ్ఎస్, ఎస్ గ్రిప్ కె.వి.ఐ.సి చైర్మన్ దాసరి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.





బుల్లబ్బాయి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: అయ్యప్ప యాత్రికులకు అవ్వారు బుల్లబ్బాయి సేవలు అభినందనీయమని పలువురు ఆయనను అభినందించారు. అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా శబరిమల అయ్యప్ప సేవా సమాజం రాష్ట్ర కోశాధికారిగా నియమితులైన అవ్వారు బుల్లబ్బాయిని మంగళవారం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గుగ్గిలం విజయ్‌కుమార్, కార్యదర్శి బలివాడ శివకుమార్ పట్నాయక్, ఉపాధ్యక్షులు బీరం శ్రీనివాసరావు, రైల్వే రిటైర్డ్ టిటిఇ అనుపోజు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.